ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
సంగ్రహం

అఖిల భారత సేవలు (ప్రవర్తన) నియమాలు, 1968 – శ్రీమతి బి. రాజకుమారి, ఐపియస్. పోలీస్ డిప్యూటీ కమీషనర్ (నేరాలు), విజయవాడ – శ్రీ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయములో యల్.యల్.యమ్. కోర్స్ దూరవిద్యలో చేయుటకు అనుమతి మంజూరు - ఉత్తర్వులు – జారీచేయడమైనది.

సాధారణ పరిపాలన (యస్ సి. ఇ) శాఖ

జీ.ఓ.ఆర్ టి. సం. 100 తేది: 10-01-2019

దిగువ ఉత్తర్వులను పరిశీలించండి:

డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్, ఆంధ్రప్రదేశ్, మంగళగిరి లేఖ సం. 1190/జి1/2018, తేది. 22.12.2018 ద్వారా పంపబడిన శ్రీమతి బి. రాజకుమారి, ఐపియస్. పోలీస్ డిప్యూటీ కమీషనర్ (నేరాలు), విజయవాడ లేఖ తేది. 10-12-2018.

***

ఉత్తర్వు:

అఖిల భారత సర్వీసుల (ప్రవర్తనా) నియమావళి, 1968 ప్రకారం, శ్రీమతి బి. రాజకుమారి, ఐపియస్. పోలీస్ డిప్యూటీ కమీషనర్ (నేరాలు), విజయవాడకు శ్రీ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయములో దూరవిద్య ద్వారా యల్.యల్.యమ్. కోర్సు చేయుటకు **ఈ క్రింది** నిబంధనలకు లోబడి అనుమతి మంజూరు చేయడమైనది:

i) వాస్తవికముగా ఈ అనుమతి వల్ల సభ్యునికి కోర్సు వ్యవధి పూర్తి అయ్యేవరకు ఒకే పోస్టులో పనిచేస్తూ ఉండుటకు ఎటువంటి హక్కులు లభించవు;

ii) సభ్యుని అభ్యసన వల్ల తన అధికారిక విధుల సమర్థవంతమైన ఉత్సర్గకు హాని కలిగించకూడదు;

iii) అనుమతి మంజూరు చేసినను, సదరు అధికారికి కార్యాలయ పనివేళల తర్వాత కూడా అతని సముఖము అవసరమైన యెడల అవసరమైనంత వరకు కార్యాలయములోనే గడపవలెను;

iv) కోర్సులో సూచించిన తప్పనిసరి హాజరు శాతం పూర్తి చేయడంలో ఏ కారణం వల్లనైన విఫలమైన, దానికి ప్రభుత్వం ఎటువంటి బాధ్యత వహించదు;

v) పరీక్షలకు సన్నాహమునకు కాని, పని యొక్క ఆవశ్యకతలకు అనుగుణంగా శలవు మంజూరు చేయడము జరుగుతుందే కానీ ఈ అనుమతి వల్ల సదరు సేవా సభ్యుడికి శలవు కోరుటకు ఎటువంటి ప్రత్యేకమైన చట్టబద్ధమైన హక్కులు లభించవు;

vi) ఏ కారణమూ లేకుండా ఏ సమయంలోనైనా అనుమతిని ఉపసంహరించుకునే హక్కును ప్రభుత్వం కలిగి ఉన్నది.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరుమీదుగా జారీచేయడమైనది)

ముఖేష్ కుమార్ మీనా
ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)(ఇం ఛార్జ్)

శ్రీమతి బి. రాజకుమారి, ఐపియస్.
పోలీస్ డిప్యూటీ కమీషనర్ (నేరాలు),
విజయవాడకు
డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్, ఆంధ్రప్రదేశ్, మంగళగిరికు
నిలువ నకలు / నిలువ దస్త్రము

// ఉత్తర్వుల మేరకు జారీచేయడమైనది //

విభాగాధికారి (యస్. సి.)